**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 20 ఏప్రిల్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : వ్యవసాయోత్పత్తుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మార్కెటింగ్‌కు లాక్‌డౌన్ సడలింపు – అమలు గురించి...**

**ఆర్యా!**

తమరు వ్యవసాయోత్పత్తులకు మార్కెటింగ్ జరగడానికి ప్రభుత్వం పూర్తిగా బాధ్యత తీసకుంటుందని ప్రకటించారు. కానీ వాస్తవంగా లాక్‌డౌన్ నిబందనల్లో పచ్చి సరుకు అమ్ముకునే రైతాంగానికి వెసులుబాటు అసలు అమలు జరగడం లేదు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయోత్పత్తుల అమ్మకాలకు సంబంధించి నిబంధనలను సడలించి వెసులుబాటు కల్పించాల్సిందిగా కోరుతున్నాము. ఈపంట రిజిస్ట్రేషన్ చేయించుకోలేదన్న పేరుతో వారిదగ్గర ధాన్యం, మొక్కజొన్న, పెసలు, మినుములు ప్రభుత్వం కొనబోదన్న ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. దీన్ని కూడా సడలించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతున్నాము. కౌల్దార్ల స్వీయ ధృవీకరణపై వ్యవసాయోత్పత్తులు కొనుగోలు చేయాలని కోరుతున్నాం.

గ్రామాల్లో ఉపాధిహామీ పనులు బాగా తక్కువగా జరిగాయి. అలాగే రెడ్‌జోన్‌ల పరిధిలో ఉపాధి అవకాశాలు లేవు. లాక్‌డౌన్ కూడా దీనికి కారణం. కూలీలకు పనులు లేకపోవడంతో, కూలీలు రోజువారీ పనులకు తహతహలాడుతున్నారు. కనీస అవసరాలు తీర్చుకోవడం కష్టంగా వుంది. వలస కూలీలు సాధారణంగా పొందే కూలీ లాక్‌డౌన్ మూలంగా పొందలేదు. పైగా అనుకున్నన్నిరోజులు కూలీ దొరకలేదు. దొరికినచోట రూ.100లు తగ్గించి ఇచ్చారు. ఈ నేపథ్యంలో వెంటనే జోక్యంచేసుకొని ఉపాధిహామీ పనులు ముమ్మరంగా జరిగేటట్లుగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. పనులు ఆపివేసినచోట రోజువారీ కూలీ భృతిగా ఇవ్వాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి